తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
బుధవారం
18 డిసెంబర్ 2024
పేజీలు : 08



### వృద్ధాశ్రమం బాల లసదనం భవనాల నిర్మాణం

# త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**





సుల్తానాబాద్,డిసెంబర్ 17(జనంసాక్షి) : బాలలసదనం భవనంతో పాటు వృద్ధాశ్రమ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం బాలలసదనం భవనంతో పాటు వృద్ధ ఆశ్రమ భవనాన్ని సందర్శించి మాట్లాడుతూ సంబంధిత కాంట్రాక్టర్లు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ

రాయికల్ డిసెంబర్17( జనం సాక్షి): రాయికల్ పట్టణం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఈ సందర్భంగా %ూ్రా%. సేవలు, ఆన్ లైన్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఎంతమంది డెలివరీలు అయ్యారని, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్సహించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని, త్రాగునీరు అందించాలని వెంటనే పేషెంట్లకు అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. ఆసుపత్రిలో శుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పేషెంట్ లను కలిసి వారి ఆరోగ్య వివరాలు మరియు హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి భవనానికి



కలర్స్ మరియు మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఖయ్యూం, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్, హాస్పిటల్ సూపరిండెంటెండ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పోలీస్ అధికారుల సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం

**రిటైర్డ్ పోలీస్ అధికారులు నిర్వహించిన**

**పెన్షనర్స్‌డేలో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్**

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 17 (జనంసాక్షి) :

కరీంనగర్ విద్యానగర్ లోని ఓ ఫంక్షన్ హాలు లో మంగళవారం రోజు రిటైర్డ్ పోలీస్ అధికారులు నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీస్ కమీషనర్ తో పాటు ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు పూల మొక్కలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులంతా దాదాపు 35 నుండి 40 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందిచారని వారి సేవలు ఎంతో గొప్పవన్నారు. ఎన్నో సంఘ విద్రోహ శక్తులకు ఎదురొడ్డి పోరాడటం వల్లే నేడు శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని కొంతమంది అధికారులైతే విధినిర్వహణలో ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు. వారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని ఇటీవల మరణించిన రిటైర్డ్ అధికారుల కొరకు రెండు నిమిషాల మౌనం పాటించారు. రిటైర్డ్ పోలీస్ అధికారుల అసోసియేషన్ లో చేరి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 40 మంది అధికారులను పోలీస్ కమీషనర్ పూల మాల వేసి శాలువాతో సత్కరించారు. నూతనంగా పోలీస్ శాఖలో చేరిన అధికారులకు రిటైర్డ్ పోలీస్ అధికారుల సేవలు ఆదర్శమని ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ కమీషనర్ దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రిటైర్డ్ అధికారుల అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు రాజమౌళి , ముంతుజా , మల్లయ్య , లింగయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ సంఘం భవనానికి భూమి పూజ చేసి హైమాస్ లైట్లు ప్రారంభించిన సుడా చైర్మన్

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 17 (జనంసాక్షి) :

కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో యాదవ సంఘం భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పురుమళ్ల శ్రీనివాస్ తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం రజ్వీచమన్ లోని కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... నగరంతో పాటు మున్సిపాలిటీలు , గ్రామాలలో అవసరమైన దగ్గర కమ్యూనిటీ భవనాలు రోడ్లు, మురికి కాలువలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. యాదవ సంఘ భవనానికి పది లక్షల రూపాయలు , హైమాస్ లైట్లకు రెండున్నర లక్షలు మంజూరు చేయడం జరిగిందని మూడు నెలల్లో



పనులు పూర్తి చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గ ఇంచార్జి పురుమళ్ళ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి, డిఈ రాజేంద్ర ప్రసాద్, ఏఈ రమేష్, సాయిని తిరుపతి, శ్రీధర్ రెడ్డి, రాజిరెడ్డి, కాల్వ మల్లేశం, కాల్వ మురళి, కాల్వ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సుకూర్ కి ఘన సన్మానం

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 17 (జనంసాక్షి) :**

కరీంనగర్లోని సవరన్ స్ట్రీట్ లో గల ప్రొఫెసర్ ఎస్ఎ సుకూర్ నివాసంలో ఆయనను కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ , ఇతర నగర ప్రముఖులు ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రొఫెసర్ సుకూర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఏర్పాటుకై జరిగిన సింహ గర్జన కార్యక్రమం హైదరాబాదులో జమాతే ఇస్లామి హింద్ నకు జరిగినటువంటి కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయాన్ని సమైక్య వాదులకు తెలియజేసేలా చేసిన పోరాటాన్ని పురస్కరించుకొని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన గ్రూప్ 2 పోటీ పరీక్షలలో ఇస్లామి హింద్ నిర్వహించిన సభకు ఎవరు అధ్యక్షత వహించారని ఒక ప్రశ్నకు జవాబు నిమిత్తం కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రొఫెసర్ సుకూర్ పేరు రావడం సంతోషంగా భావించి నేడు కరీంనగర్ లోని వారి స్వగృహంలో వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ తో



పాటు సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహమ్మద్ అలీ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు హ్యాపీ బద్దీన్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ , స్థానిక కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్, బొమ్మకల్ తాజా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ పాషా, మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, ఇమ్రాన్ ఆమెన్ వసీం శానవాస్, కాంగ్రెస్ నాయకులు, మొహమ్మద్ మాజిద్ అలీ, అర్షదలి మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎంల ముందస్తు అరెస్టు

## - రెగ్యులర్ చేయాలని డిమాండ్
## - రాత పరీక్ష రద్దు చేయాలి
## - రెండవ ఏఎన్ఎంలు

సుల్తానాబాద్,డిసెంబర్ 17(జనంసాక్షి) : తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని చలో అసెంబ్లీకి రెండవ ఏఎన్ఎంలు పిలుపునివ్వడంతో మంగళవారం పలువురు ఏఎన్ఎం లను పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రెండవ ఏఎన్ఎంలు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా చాలి చాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నామని అయినా కానీ మమ్మల్ని ప్రభుత్వం గుర్తించి ఇంతవరకు రెగ్యులర్ చేయకపోగా, ఖాళీ పోస్టులకు రాత పరీక్ష నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని నిలదీశారు. తమకు ఇస్తున్న వేతనాలు ఆటో ఇతరత్రాచార్జీలకే సరిపోతుందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనికి తగ్గ ప్రతిఫలం ఇవ్వకపోగా, ప్రభుత్వం పనిభారం మోపడంతో రాత్రింబవళ్లు వెట్టి చాకిరి చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రెండవ ఏఎన్ఎం లను,రెగ్యులర్రైజేషన్ చేస్తానని కాలయాపన చేశారని, అప్పుడు ప్రతిపక్ష హెూదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ ఆందోళన కార్యక్రమాలకు మద్దతు తెలిపారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే పద్ధతి అవలంబిస్తూ మమ్మల్ని అక్రమ అరెస్టులు చేస్తూ, మా యొక్క మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎం రేవంత్ రెడ్డి కూడా మా యొక్క న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గతంలో డిమాండ్ చేసిన వారేనని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మమ్మల్ని రెగ్యులరైజ్ చేయకపోగా ఖాళీ పోస్టుల పేరుతో, తమను రెగ్యులర్ చేయకుండానే రాత పరీక్ష నిర్వహించడం ఎంతవరకు సమంజసమని వారు నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు తోపాటు ఎమ్మెల్యేలు విజయ రమణారావు స్పందించి మా యొక్క రెండవ ఏఎన్ఎంల రాత పరీక్షకు ముందే రెగ్యులర్ చేసి, మిగతా పోస్టులకు రాత పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. రెండో ఏఎన్ఎమ్ లకు పై అధికారులు చేయాల్సిన పని కూడా తమపై మోపడంతో ఆన్లైన్ పనులతో పాటు గర్భిణీ స్త్రీలను గుర్తించడం ప్రభుత్వ డెలివరీలు చేయించడం వివిధ రోగాల బారిన పడిన ప్రజలను గుర్తించి వారికి మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రెగ్యులర్ ఏఎన్ఎంల స్థాయిలో విధులు నిర్వహిస్తున్న మిమ్మల్ని ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



ఇప్పటికైనా మా యొక్క న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఈనెల 29న జరిగే రాత పరీక్ష రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని, మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని వారు స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కడారి సునీల్ వారికి సంఘీభావం తెలిపి రెండవ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు కడారీ సునీల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు స్వరూప రాణి, శారద, రజిత, రమాదేవి, రాజేశ్వరి, భూలక్ష్మి, వీణ, పద్మాంజలి పాల్గొన్నారు.



## శాస్త్రి నగర్ లో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

సుల్తానాబాద్,డిసెంబర్ 17(జనంసాక్షి) : అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం, వేగోళం మౌనిక శ్రీధర్ గౌడ్, శ్రీహస్ గౌడ్, నీహాస్ గౌడ్, వీరగోని అఖిల సాయి శేఖర్ గౌడ్ అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి మురళి గురుస్వామి, వేగోళం శంకర్ గౌడ్ గురు స్వామి. మహేందర్ గురుస్వామి పాల్గొన్నారు.

## సాంస్కృతిక,చిత్రలేఖనం పోటీలలో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ



సుల్తానాబాద్,డిసెంబర్ 17(జనంసాక్షి) :
జిల్లా స్థాయి సాంస్కృతిక, చిత్రలేఖనం పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించారు.ఈ నెల 15 న గోదావరిఖని పట్టణం యైటింక్లయిన్ కాలనీలోని స్పందన మోడల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లాస్థాయి సాంస్కృతిక, చిత్రలేఖనం పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ మాట్లాడుతూ, ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి జానపద నృత్యం, చిత్రలేఖనం పోటీలలో 3 మొదటి బహుమతులను పొందారని,విద్యార్థులకు కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నామని అన్నారు. చదువు, క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో సైతం మా విద్యార్థులు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు సెక్టార్-3 డిస్పెన్షరీలో వెల్‌బేబీ షో



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 17 (జనంసాక్షి) : సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 19న ఉదయం 10 గంటలకు సెక్టార్-3 డిస్పెన్షరీలో వెల్ బేబీ షోను నిర్వహిస్తున్నట్లు ఆర్జీ-2 అధికార ప్రతినిధి ఎస్. అనిల్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో 1సం.రం నుండి 5 సం.రముల సింగరేణి ఉద్యోగుల పిల్లలు మాత్రమే పాల్గొనాలని, పోటీల్లో పాల్గొనే తల్లిదండ్రులు పిల్లల జన్మతేది ధృవీకరణ పత్రము, ఇమ్యూనైజేషన్ వివరాలను తీసుకవచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. వెల్‌బేబీ షోలో గెలుపొందిన పిల్లలకు 23న జరిగే సింగరేణి డే ఉత్సవాల్లో జీఎం బీ. వెంకటయ్య చేతులమీదుగా బహుమతి ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

### స్పందన పాఠశాలలో అత్యంత వైభవంగా మహాపడి పూజ



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 17 (జనంసాక్షి): పట్టణములోని స్పందన పాఠశాలలో సోమవారం రాత్రి కరస్పాండెంట్ పాశం ఓదేలు స్వామి దంపతులు మండల దీక్షలో భాగంగా అయ్యప్ప మహాపడి పూజను నిర్వహించారు. ఈ మేరకు గురుస్వామి ధనుష్ నంబూద్రి, గురుస్వామి అద్దంకి సారంగాచారీ, ఆలయ అర్చకులు దేవ్ ప్రకాష్ పాండేలు పుణ్యాహవాచనం, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహా, గౌరీ, అయ్యప్ప స్వామి పూజ, 18 మెట్ల పూజను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గురుస్వామి భక్త బృందంచే భజన సంకీర్తనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. హరిహరసనతో పడిపూజను ముగించారు. ఆనంతరం భక్తులు, స్వాములు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అల్పహారం గావించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, కోశాధికారి కందం సురేష్, వర్దినేని సుధాకర్ రావు, కోండ్ర స్టాలిన్ గౌడ్, జక్కుల దామోదర్ రావులతోపాటు అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

సుల్తానాబాద్,డిసెంబర్ 17(జనంసాక్షి) :
క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డబ్ల్యూ హెచ్వో కన్సల్టెంట్ విష్ణు సూచించారు. మంగళవారం భూపతిపూర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల తో పాటు జూనియర్ కాలేజీలలో సమావేశం నిర్వహించి క్షయ వ్యాధిపై విష్ణు అవగాహన కల్పించారు. టీబీ వ్యాధిగ్రస్తులకు మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మందులు వాడిన రోజులలో ప్రతినెల 500 లరూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో టీబీ రహిత సమాజాన్ని నిర్మాణం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయా లన్నారు. 2025 సంవత్సరం నాటికి క్షయ వ్యాధిని నివారించుట లక్ష్యంగా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలను కల్పిస్తోందని తెలిపారు. నిక్షయ్ కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాలలో క్షయ వ్యాధి పై అవగాహన కల్పించనున్నట్లు విష్ణు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణుతో పాటు, బ్లెస్సి, సంతోష్, సురేందర్ పాల్గొన్నారు.



## మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూపను సన్మానించిన మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు



పెద్దపల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి) :
పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన ఈర్ల స్వరూపను మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.




## ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మెరుగుపర్చుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి) : ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మరింత మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో వైద్యారోగ్య శాఖ పనితీరు గత కొన్ని మాసాలుగా గణనీయంగా మెరుగైందని, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా మన పనితీరును ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న కంటి శస్త్ర చికిత్సలు, డెంటల్ సేవలు, ఆర్థోపెడిక్ సేవలు, ఫిజియోథెరపీ సేవలు, సైకాలజీ సేవలు, డయాగ్నొస్టిక్ హబ్ మొదలగు అంశాలను ప్రజలు విస్తృతంగా వినియోగించేలా చూడాలని అన్నారు. క్షయ వ్యాధి నివారణ కోసం జిల్లాలో 100 రోజుల పాటు చేపట్టిన నిక్షయ శిబిర కార్యక్రమం అమలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వీలైనంత ఎక్కువ మంది క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి పరీక్షల నిర్వహించాలని, నిక్షయ శిబిర ప్రోగాం ను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో గర్భిణీ మహిళలకు అందుతున్న 102 వాహన సేవలు పక్కాగా ఉండాలని అన్నారు. ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ తక్కువగా నవోదయ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. డెలివరీలకు సంబంధించి ఎం సి హెచ్ పోర్టల్ లో వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, నవంబర్ 30 వరకు జరిగిన డెలివరీ ల వివరాలను డిసెంబర్ 31 లోగా అప్లోడ్ చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.జిల్లాలో ఆసుపత్రుల విస్తరణ అభివృద్ధి కోసం చేపట్టిన వివిధ రకాల పనుల పురోగతి అంశాలను కలెక్టర్ రివ్యూ చేస్తూ సివిల్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ ఏజెన్సీ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, ప్రోగ్రాం అధికారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి) : జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.అంగన్ వాడి కేంద్రాల పనితీరు,అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనేమియా నివారణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధికారి అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల నిర్వహణ మరింత మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పిల్లలకు యూనిఫామ్ ఎక్కడా కనపడలేదని, అంగన్ వాడి టీచర్లు సమయపాలన పాటించడం లేదని, కేంద్రాల నిర్వహణ శుభ్రంగా లేదని, ఈ పరిస్థితుల్లో వెంటనే మార్పులు రావాలని కలెక్టర్ సూపర్ వైజర్ లకు తెలిపారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారో లేదా, ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశం పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.సుల్తానాబాద్ లో నిర్మాణం అవుతున్న వృథాశ్రమం, బాలల సదనం పనులు పరిశీలించి, త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 18న ఎస్సీ వర్గీకరణ కమిషన్ వినతుల స్వీకరణ

**- జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యం.నాగలైశ్వర్**



పెద్దపల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి) : డిసెంబర్ 18న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు ఎస్సీ వర్గీకరణ కమిషన్ వినతుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యం.నాగలైశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నందు కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీం అక్బర్ షెడ్యూల్డ్ కులాల ప్రతినిధుల నుండి ఎస్సీ వర్గీకరణ పై వినతులు స్వీకరిస్తారని, ఎస్సీ వర్గీకరణ పై జరిగే బహిరంగ విచారణ కార్యక్రమానికి ఆసక్తిగల ఎస్సై వర్గాల సభ్యులు వచ్చి తమ అభిప్రాయాలు తెలియజేయాలని ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సర్వే చేసి దారి ఇప్పించాలి



పెద్దపల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి) : ఓదెల మండల కేంద్రంలో రేవులకుంట చెరువు ప్రాంతంలో వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులకు దారి ఇప్పించాలని అదే గ్రామానికి చెందిన తాటికొండ రమేష్, తాటికొండ కృష్ణమా చారి, తాటికొండ వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవులకుంటకు వెళ్ళే దారి ఆక్రమణకు గురైందని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. దారి విషయంపై ఓదెల తహసీల్దారుకు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. దారి ఆక్రమణ వల్ల రైతులు పంటపొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. సర్వేయర్ ద్వారా సర్వే నిర్వహించి సర్వే నెంబరు 943 లో భూములకు వెళ్ళడానికి దారి ఇప్పించాలని కలెక్టరును కోరారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**



పెద్దపల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేస్తానని ముఖ్యమంత్రి ఏకశిలా పార్కు వద్ద ఏదయితే సమగ్ర శిక్ష ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగిందో ఈ హామీని అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని గతవారం రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుండగా అందులో భాగంగ మంగళవారం ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా సంఘం అధ్యక్షులు వేల్పుల సురేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రవి పాల్గొని సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు.ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు.అంకితభవంతో పనిచేసే వారిని ఎన్నుకునే అవకాశం మీ ముందు వుంది అన్నారు గొంతెమ్మ కోరిక లేని కోరడం లేదని న్యాయబద్ధమైన కోరికల్ని కోరుతున్నారు కాబట్టి తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది అన్నారు.సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జెఎసి అధ్యక్షులు తిప్పన తిరుపతి, తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ముఖ్య సలహాదారులు కుంబాల సుధాకర్, కేజీబీవి రాష్ట్ర నాయకులు రాజకుమార్,ఉద్యోగులు సిఆర్పి మిస్ సిసిఓ మెసెంజర్ ఐఇఆర్ ఉద్యోగులు సిఆర్పి మిస్ సిసిఓ మెసెంజర్,ఐఇఆర్పి పిటిఐలు,స్పెషల్ ఆఫీసర్ సిఆర్టి, పిజి సిఆర్టి ,పార్ట్ టైం ఇన్స్టక్టర్లు , ఏఎన్ఎం ,పిఈటి అకౌంటెంట్, నాన్ టీచింగ్ సిబ్బంది ,అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ సి ఆర్ టి లు,పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల కవాతు విజయవంతం చేయాలి

**ప్రజా గాయకుడు రామంచ భరత్**



పెద్దపల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి) : ఈ నెల 27 నుంచి జనవరి 27 వరకు కళానాయకుల కవాతులో మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలని ప్రజా గాయకుడు రామంచ భరత్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడు తున్నారని, వారు చేపట్టనున్న కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని భరత్ కోరారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు వర్గీకరణకు మద్దతు తెలిపారని అన్నారు. ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వ్యతిరేకంగా ఉందన్నారు. అన్ని ఉద్యమాల్లో రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో మాదిగ కళాకారుల పాత్ర ఉందని చెప్పారు. కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు. ఎమ్మెస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాట్లాడుతూ ఈ కవాతు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, మాదిగ మేధావులు, ఉద్యోగులైన జాతి బిడ్డలను గౌరవించుకుంటూ వారిని సన్మానం చేస్తామని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడంతో బలమైన ఆకాంక్షను తెలియజేసేందుకు మొదటిసారి తమ హక్కుల కోసం డప్పు కొట్టబోతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని మాదిగలు, మాదిగ ఉపకులాల కళానాయకులంతా విధిగా పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుండా థామస్, మహా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మంథని చందు, నాయకులు అంబాల రాజేందర్, వడ్డేపల్లి బాలన్న, డప్పు కళాబృందాల పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, మడిపల్లి దశరథం, ఎమ్మెస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నూరి అంజు, ప్రజా గాయకులు ఏట రవన్న, గాజుల రమేష్, గోదావరి కళా సంఘాల జాయింట్ సెక్రెటరీ అగ్గిమల్ల కొమురయ్య, డప్పు కళా సంఘాల నాయకులు, ప్రజా గాయకుడు తూండ్ల రాజయ్య, సిరిసిల్ల శంకర్, బర్ల తిరుపతి, వడ్లకొండ రవి వర్మ, కొండ్ర సునీత, ఏట మమత, పొట్ల రమేష్, మామిడి విష్ణు, అక్కపాక మహేష్, ఏట సంపత్, గడ్డం రామచంద్రం, దూడపాక సతీష్, చిలుముల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కొండ సురేఖ కాదు.. కాసుల సురేఖ

**- మహాశివుని నందీశ్వరుడి శాపం మీకు తప్పదు**

**- మృతిచెందిన కోడెలకు శాంతి హోమం జరిపించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి**



వేములవాడ(జనంసాక్షి):
కొండ సురేఖ కాదు.... కాసుల సురేఖ.... మహానందీశ్వరుని శాపం మీకు తప్పదని, సురేఖ డబ్బులు సంపాదించడమే లక్ష్యంగా మంత్రి కొండా సురేఖ అనుచరులు రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కోడెలను కబేలాలకు తరలిస్తున్నారని బారాస నాయకుడు రాకేష్ రెడ్డి ఆరోపించారు. రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కోడెల ఆత్మ శాంతి కోసం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో వేములవాడలో శాస్త్రీయ ప్రకారం శాంతి హోమంలో రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. నిజ కోడేను స్వామివారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏ పార్టీ ముఖ్యమంత్రి అయిన దేవాలయ విశిష్టతను కాపాడడానికి కృషి చేశారని పేర్కొన్నారు. కోడెలు కబేలాలకు తరలించడంతో గ్రామాల్లో భక్తులకు అనేక అనుమానాలు, అపోహలు నెలకొన్నాయన్నారు. రాజరాజేశ్వర స్వామికి కోడె మొక్కు చెల్లిస్తే కోడే శివునికి చెందుతుందని భక్తుల విశ్వాసం ఉండేదని కానీ ప్రస్తుతం మంత్రి దొడ్లోకి చేరుతుందని మాట్లాడుకుంటు న్నారని అన్నారు. కోడెలను గోషాలకి ఇవ్వాలా లేదా అని మాట్లాడుకుంటున్నారని అన్నారు. వరంగల్ శైవ క్షేత్రం ఆధ్యాత్మిక క్షేత్రం అన్నారు. 400 సంవత్సరాలు శివ భక్తులైన కాకతీయులకు రాజధానిగా విరాజిలిందన్నారు. అటువంటి ప్రాంతంలో జన్మించిన ఆడబిడ్డ కొండా సురేఖ ఓరుగల్లు పేరును కాపాడాల్సింది పోయి బాధ్యతను మరిచిపోయి అనుచరుల చేత కోడెలను కబేలాలకు తరలించడం పాపమన్నారు. కాశీకి పోయిన గంగలో మునిగిన ఈ పాపం పోదన్నారు. కాసుల కోసం కోడెలను అమ్మిన కసాయి సురేఖ అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. విక్రయించింది కోడెలను కాదని భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని అన్నారు. ఆమె తరఫున దేవుడిని వేడుకోవడానికి వరంగల్ నుంచి బృందంతో కలిసివచ్చి స్వామి వారికి నిజ కోడే సమర్పించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుడిపై ఓట్లు వేస్తే ములుగులో చెట్లు పడిపోయాయన్నారు. మాట తప్పడం వల్ల ములుగులో భూమి కంపించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో శివుడి స్ఫూర్తి ఉందన్నారు. కోడెలు కబిలాలకు తరలిన అంశంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్,రామతీర్తపు రాజు,ముద్రకొల వెంకన్న,నాయకులు తదితరులు ఉన్నారు.

## డిసెంబర్ 31 లోపు మైనార్టీ మహిళలు ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా ఇంఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగా రెడ్డి**

పెద్దపల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి) :
డిసెంబర్ 31 లోపు మైనార్టీ మహిళలు ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్లు అందిస్తున్నారని, జిల్లాలో ఉన్న మైనార్టీ మహిళలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బుద్ధిష్ట్, జైన్స్, పార్సిస్) డిసెంబర్ 31 లోగా టి జి ఓ బి ఎం ఎం ఎస్. సి జి జి గౌఇన్. ద్వారా దరఖాస్తు చేసుకొని ఆ దరఖాస్తు హార్డ్ కాపీ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయం పెద్దపల్లి నందు అందించాలని అన్నారు.ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు తో పాటు తెల్ల రేషన్ కార్డ్ లేదా ఆహార భద్రత కార్డ్ లేదా గ్రామీణ ప్రాంతంలో 1,50,000, పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు పెంచకుండా వార్షికాదాయ ధ్రువీకరణ పత్రం, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసు ఉండాలని, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కచ్చితంగా టైలరింగ్ కోర్స్ నేర్చుకుని టైలరింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇవ్వబడుతుందని, కనీసం 5వ తరగతి విద్యార్హత ఉండాలని అన్నారు. ఆసక్తి అర్హత గల మహిళలు డిసెంబర్ 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని, నిరుద్యోగ నిరుపేద మహిళలు ,విడాకులు తీసుకున్న మహిళలు ,వితంతువులు ,అనాథ మరియు ఒంటరి మహిళలకు ప్రాధాన్య ఇవ్వ పడుతుందని జిల్లా ఇంఛార్జి మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కొలుముల దామోదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు ఉచిత దుప్పట్లు పంపిణీ



పెద్దపల్లి,డిసెంబర్ 17(జనంసాక్షి) :
ధర్మారం మండల కేంద్రంలో కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా సౌజన్యంతో శీతాకాల దృశ్య నిరుపేద వృద్ధులు మరియు మహిళలకు ఉచిత దుప్పట్లు (రగ్గులు) పంపిణీ చేపట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ అడ్లురి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లనాయక్ ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి,దేవి జనార్దన్ పాల్గొనగా అనంతరం ధర్మపురి శాసనసభ్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతకుమారి మాట్లాడుతూ కొలుముల దామోదర్ యాదవ్ సేవలు చేయడం ధర్మారం మండలానికి ఒక ఆదర్శం శీతాకాలానికి దుప్పట్లు వేసవి కాలానికి చలివేంద్రాలు వర్షాకాలానికి తాడిపత్రిలు గొడుగులు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్న కొలుముల దామోదర్ యాదవ్ ను వారి కుటుంబాన్ని ఆ భగవంతుని ఆశీర్వాదం సేవా కార్యక్రమాల పుణ్యఫలం ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాం అని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు, జంగా మహేందర్, తుమ్మల తిరుపతి దేవి,లావణ్య ,తుమ్మల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 (జనం సాక్షి)
నేడు టిపిసిసి ఆధ్వర్యంలో చలో రాజభవన్ కార్యక్రమం ఉన్నందున జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమం ఉన్నదని.నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద భారీ జన సమీకరణ తో రాజ్ భవన్ వరకు ప్రదర్శనగా చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని తెలిపారు. ఈ ప్రదర్శనలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రులు, ప్రభుత్వసలహాదారులు ,ఎంపీ లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొంటారన్నారు.అమెరికా లో గౌతమ్ ఆధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు వ్యాపార,ఆర్థిక రంగాలలో దేశ పరువును దెబ్బతీసాయి. ఆధాని పై ఆర్థిక అవకతవకలు, నేరారోపణలు, అవినీతి, మోసం, మని లాండరింగ్, మార్కెట్ మ్యానిపులేషన్ లాంటి అంశాలలో ఆయనపై ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీసాయని. అలాగే మణిపూర్ లో వరసగా జరిగిన అల్లర్లు, విధ్వంసాలపై మోడీ ఇప్పటి వరకు అక్కడకు వెల్లకపోవడంలాంటి అంశాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నాడు చలో రాజ్ భవన్ కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు.ఈ అంశాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రదర్శనకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ తెలిపారు.



## రాష్ట్ర స్థాయి సిఎం కప్ కి జిల్లా బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక..

గాంధారి డిసెంబర్17 జనం సాక్షి
రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తూ ప్రతిస్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి కప్ క్రీడలో భాగంగా సోమవారం సాయంత్రం ఏకలవ్య మోడల్ లో కామారెడ్డి జిల్లా బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక చేసినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.జిల్లాలోని ఆయా మండల నుండి క్రీడాకారులు పాల్గొనారు. అండర్ 23 విభాగంలో బాల బాలికలకు జట్టును ఎంపిక చేశారు. ఈనెల 23 నుండి రాష్ట్ర స్థాయి పోటీలు హైదరబాద్ లో జరగనున్నాయి, ఎంపిక చేసినట్లు జట్లు కామారెడ్డి కి ప్రాతినిధ్యం వహిస్తాయి. కార్యక్రమంలో బాస్కెట్ బాల్ కోచ్ అలెక్స్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్, ఆదేశానుసారం

గాంధారి మండలం జువ్వాడి గ్రామంలో ఇళ్ల సర్వే గడప గడపకి వెళ్లి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ ఉపాధ్యక్షులు వినయ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకే పాలన, సంక్షేమ పథకాలు తీసుకెళ్తున్నాం. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు భూమేష్, మండల ఎన్ఎస్యుఐ ఉపాధ్యక్షులు గుర్రం మోహన్, పంచాయతీ సెక్రెటరీ చంద్రకాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంతోష్, వార్డు మెంబర్ భాస్కర్, శ్రీను, సంతోష్, సాయిలు, సంజిత్ తదితరులు పాల్గొన్నారు.





# అమావాస్య, పౌర్ణమికి వచ్చే చల్మెడకు 'ఆది'ని విమర్శించే హక్కు లేదు

## - రాకేష్ రెడ్డి ఓ చెల్లని రూపాయి - ఆది అనుచరుల ఫైర్

వేములవాడ, డిసెంబర్ 17 (జనంసాక్షి):బిఆర్ఎస్ చేసిన పదేళ్ల పాపాలు తొలగి పోవాలని శాంతి హోమం చేయాలిఫోటోలకు ఫోజులు ఇచ్చేది మీరే మీ నాయకుడు కేటీఆర్ ట్విట్టర్ టీల్లు అని విలేకరుల సమావేశంలో అన్నారు.మీరు, మీ నాయకులు 24గంటలు ఫామ్ హౌస్ ల్లో ఉంటే, 18 గంటలు ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి మా ఆది శీనన్న,ఎన్నికల్లో ఓటమి చెందిన 24గంటల్లోపే వేములవాడ వదిలి వెళ్ళిన చల్మెడ, 24గంటలు ప్రజల మధ్యలో ఉండే మా ఆది శీనన్నను విమర్శించడం చాలా విడ్డూరంగా ఉంది అన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా 32వేలకు ప్లేట్ భోజనం ఉంటదా, నియోజకవర్గ ప్రజలరా గమనించండి, బిఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పి కొట్టండి.బి.ఆర్.ఎస్ నాయకుల్లారా ఇప్పటికైనా కళ్లు తెరవండి,అర్థంపర్థం లేని ఆరోపణలు మానుకోండి.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా భావిస్తూ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న ఆది సినన్నకు అండగా నిలవండి,అనవసర ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు,వరంగల్ చెల్లని రూపాయి.. వేములవాడలో ఎలా చెల్లుతుంది..రాకేష్ రెడ్డి, నీ స్థాయి ని మరిచి మంత్రి పై విమర్శలు చేయడం మానుకోవాలి.అసలు మీ పదేళ్ల బి ఆర్ ఎస్ విధ్వంస పాలనపై శాంతి హోమం చేయాలని అన్నారు. గత పదేళ్లుగా కోడెలను సొసైటీ ల పేరుపై ఇచ్చి అన్యక్రానీతం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే సొసైటీల పేరుతో ఉన్న దాన్ని రద్దుచేసి కేవలం రైతుల పేరుపై కోడేలు ఇస్తున్నామని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ, బ్లాక్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, పిల్లి కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రోనీడి రాజు, మార్కెట్ కమిటీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బింగి మహేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు న్యాత నవీన్, కౌన్సిలర్లు ఇప్పపులా అజయ్ నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, తదితరులు ఉన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై హమాలీల వినతిపత్రం అందజేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 (జనం సాక్షి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై హమాలి. ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లై డిఎం జి రాజేందర్ కి చలో సివిల్ సప్లై కార్యాలయము ముట్టడి ఉన్నందున మంగళవారం డి ఎం రాజేందర్ కు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వము మాదిరిగా ఈ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా ఎగుమతి దిగుమతి రేట్లు 26 రూపాయల నుండి 29 రూపాయలకు ఒప్పందమైనటువంటి శాఖ మంత్రులు ఇప్పటివరకు వాటిని అమలు చేయకుండా పెరిగిన ధరల కనునుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు వెంటనే అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, మరియు కామారెడ్డి జిల్లాలో 7 సివిల్ సప్లై గోదాములు లేక అనేక సంవత్సరాలుగా అద్దె గోదాంలో కొనసాగుతున్నాయని, మహిళా స్లిపర్స్ కనీస వేతనం ఇవ్వాలని, మౌలిక వసతులు కల్పించాలని, పెరిగిన ధరలను కూడా ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, అనారోగ్యంతో చనిపోయిన కార్మికునికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, ఈ ప్రభుత్వాన్ని సివిల్ సప్లై హమాలి సంఘం నాయకులు మరియు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్, రవి, భీమయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా రేపు సివిల్ సప్లై కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా భారి ధర్నా నిర్వహిస్తామని అన్నారు.



# వేములవాడ రాజన్న భక్తులకు నూతన బస్సులు కేటాయించండి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ(జనంసాక్షి): దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానానికి సుదూర ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో రాజన్న దర్శించుకోవడానికి భక్తులు వస్తారు కావున భక్తుల సౌకర్యార్థం నూతనంగా వేములవాడ డిపోకు బస్సులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అసెంబ్లీలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.. సిరిసిల్ల, కోరుట్ల, జగిత్యాల డిపో నుండి నిత్యం వచ్చే బస్సులతో పాటు అదనంగా నూతనంగా బస్సుల సంఖ్యను పెంచాలని, కోరుట్ల నుండి వేములవాడ పట్టణానికి చివరి బస్సు సమయం,హైదారాబాద్ నుండి వచ్చే బస్సు సమయం కూడా పెంచాలని కోరారు.. దీనిపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్నను దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్యను, శివరాత్రి రద్దీ సమయంలో బస్సుల సంఖ్యను పెంచడం జరుగుతుందని పేర్కొన్నారు.. అలాగే కొండగట్టు, వేములవాడ, ధర్మపురి ఆలయాలను కలుపుతూ బస్సుల ఇంటర్ లింకు ప్రక్రియ చేపడతామని తెలిపారు.

# ఉద్యోగాలు పెట్టిసానని ప్రజలను మోసం వ్యక్తి అరెస్ట్



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 17 (జనంసాక్షి): గోదావరిఖని - 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో లంబాడీతండాకు చెందిన ధరావత్ రాజేష్ నాయక్‌ను అరెస్ట్ చేశారు. మంగళవారం టౌన్ సీఐ ప్రసాద్‌రావు తెలిపిన వివరాల ప్రకారం గత 2 నెలల నుండి ధరావత్ రాజేష్ నాయక్ అల్లూరు రాజీవ్‌నగర్ తండా ఎనిమిదో కాలనీకి చెందిన వ్యక్తి పీఎంఎఫ్ఎంఈ పథకం పేరుపైన అన్నపూర్ణ అల్లూరు పుడ్స్ కంపెనీలో ఉద్యోగం కొరకు నెలకు పదివేల రూపాయల జీతం వస్తుంది అని ఒక్కొక్కరి వద్ద నుండి 2600/- నుండి 5200/- రూపాయల వరకు వసూలు చేశారని తెలిపారు. స్థానిక సదానందం థియేటర్‌ను లీజుకు తీసుకొని అమాయక ప్రజలను మభ్య పెట్టుచు ఉద్యోగాలు పెట్టిస్తానని మోసం చేస్తున్నాడని తెలిపారు. ఇట్టి వ్యక్తి బిజెపి పార్టీ పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ స్కీములను ఇప్పిస్తానని చెబుతున్నాడు, కానీ ఏలాంటి ఉద్యోగాలుగానీ, తిరిగి డబ్బులు కూడా ఇవ్వకుండా తిరుగుతున్నాడని తెలిపారు. 8వ కాలని హనుమాన్‌నగర్‌కి చెందిన గాజంగి భ్యాగలక్ష్మి వద్ద నుండి ఐడీ కార్డు, శిక్షణ ఫీజ, యూనిఫాం తదితర వాటి కోసం 2600/- రూపాయలు తీసుకున్నారని ఇప్పటివరకు ఏలాంటివి ఇవ్వలేదని తెలిపారు. ఇటువంటి మోసపూరిత మాటలు నమ్మి మోసపోతున్నారు, ప్రజలు, మహిళలలు అప్రమత్తంగా ఉండాలని సీఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు రాజేష్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎఎస్సై శ్రీనివాస్, ఓడేటీ కృష్ణారెడ్డి, కనుకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలు ఇందిరమ్మ మహిళా శక్తి పథకానికి దరఖాస్తు చేసుకోండి

**-ఆన్ లైన్ గడువు ఈ నెల 31 వరకు**

**-ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ**



యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 17 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం - మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ పేద మైనారిటీ వర్గాలకు చెందిన మహిళల కొరకు 'ఇందిరమ్మ మహిళా శక్తి' పథకము ద్వారా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లు పొందడానికి దరఖాస్తు చేసుకోవాలని వైస్ ప్రెసిడెంట్-జమాత్ ఇ ఇస్లామీ హింద్, టెమ్రీస్ కౌన్సిలర్ ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ తెలిపారు. మంగళవారం అల్లూర్‌లోని మస్జిద్ ఇ ఖుబాలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవాలంటే 18 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగి, ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డుతోపాటు కనీస విద్యార్హత 5వ తరగతి కలిగి ఉండాలన్నారు. తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఇవి రెండూ లేని వారు గ్రామీణ ప్రాంతాలలోని వారైతే రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షల లోపు ఆదాయ దృవీకరణ పత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి పొంది ఉండాలన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలు, లేదా తెలంగాణ మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత నివ్వబడుతుందన్నారు. అర్హత కలిగిన మహిళలు తమ పాస్‌పోర్టు సైజు ఫోటోతో డిసెంబర్ 31లోపు అన్‌లైన్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ ప్రక్రియ అనంతరం హార్డ్ కాపీలను డౌన్లోడ్ చేసుకుని దృవీకరణ జతపరచి సంబందిత పత్రాలను ఆయా జిల్లాలలో గల మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయా లలో సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. పేద మైనార్టీ మహిళలకు, విడాకులు పొందిన వారికి, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాధలకు తొలి ప్రాధాన్యత కల్పించబడుతుందన్నారు. ఇతర వివరాలకై ఫోన్ నంబర్ 9494800116 సంప్రదించాలని తెలిపారు.

# బిజెపి సభ్యతత్వాన్ని వేగవంతం చేయాలి

## సంపూర్ణ సభ్యతత్వం ప్రక్రియ

## క్రియాశీల సభ్యతత్వం ప్రక్రియ

గాంధారి డిసెంబర్ 17 జనం సాక్షి

తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు బిజెపి సభ్యతత్వం మరింత వేగవంతం చేయాలని గాంధారి మండల బిజెపి అధ్యక్షుడు మధుసూదన్ రావు పేర్కొన్నారు. ప్రతీ బూతు నూతన అధ్యక్ష కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా గాంధారి మండలం, ఎల్లారెడ్డి నియోజకవర్గం, నర్సాపూర్ గ్రామానికి బూతు 51 కే, నూతన అధ్యక్షులుగా బాలరాజ్ ,నియమించి సంపూర్ణ సభ్యత్వ ప్రక్రియ, క్రియాశీల సభ్యత్వ సూచికను సేకరిస్తూ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శులు రాంసింగ్, శ్రీకాంత్ గౌడ్, సమక్షంలో నర్సాపూర్ గ్రామ బీజేపీ కార్యకర్తలు, పూర్వ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప సామూహిక మండల మహాపడిపూజ

- ప్రతి సంవత్సరం 16వ తేదీన సామూహిక మండల పడిపూజ..
- 2025సంవత్సరం ఫిబ్రవరిలో వార్షికోత్సవం సందర్భంగా పుష్కర మహోత్సవ కార్యక్రమం.



పిట్లం,డిసెంబర్17,(జనం సాక్షి)
మండల కేంద్రంలో గల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 16న గత 2002సంవత్సరం నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు జగదీష్ తెలిపారు.ఉదయం అయ్యప్ప స్వామి,పరివార దేవతలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ దాతలుగా గుర్జాల రఘు,స్నేహితులు భిక్ష దాతాలుగా నిలిచారు.ఫల పంచామృతదాత వెంకీ స్వామి,అల్పాహారదాత పద్మ నాగరాజ్ బ్రదర్స్ ఏర్పాటు చేశారు.సాయంత్రం 7గంటలకు స్థానిక అర్చకుల చేత పూజా కార్యక్రమం మొదలు పెట్టి,జియాగూడ రాం మోహన్ గురుస్వామి ఆధ్వర్యంలో తాంత్రిక పూజ కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప అలంకరణ,పడి అందరిని ఆకట్టుకుంది.పడిపూజ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, సౌధగర్ గంగారాం,ప్రజా ప్రతినిధులు,మాలధారణ స్వాములు, నారయణ రెడ్డి గురుస్వామి,జొన్న సంతోష్ రెడ్డి,ఏం.నారాయణ రెడ్డి,జంబూ,సాయి ప్రసాద్, వేణు మాధవ్ స్వాములు,ఆలయ కమిటి శాశ్వత అధ్యక్షుడు ఈశ్వర్ దయాళ్ రెడ్డి,బోడ్ల రాజు,పుట్నాల భగవాన్,దయాళ్ సేట్,మాజీ స్వాములు,ఆయా గ్రామాల మాలధారణ స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## సర్వే ను పరిశీలించిన అధికారులు



పెద్ద కొడప్గల్ డిసెంబర్ 17 (జనం సాక్షి): మండల కేంద్రంలో మంగళవారం కొనసాగిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను మండల ప్రత్యేక అధికారి కిషన్ పరిశీలించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షుణ్ణంగా నిర్వహించాలని, త్వరితంగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్

పెద్ద కొడప్గల్ డిసెంబర్ 17 (జనం సాక్షి):
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి కిషన్ స్థానిక మండల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనాన్ని స్వీకరించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# అనీమియా బాధితురాలికి సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 (జనం సాక్షి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో శ్యామల అనీమియా వ్యాధితో బాధపడుతూ వారికి కావలసిన బి పాజిటివ్ రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారికి కావలసిన రక్తాన్ని కరక్ వాడి గ్రామానికి చెందిన సంగోల్ల రజనీకాంత్ మానవతా దృక్పదంతో వెంటనే స్పందించి కెవిఎస్ రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేయడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో రక్త నిలువలు లేకపోవడం వలన వివిధ చికిత్సల నిమిత్తమై వచ్చే పేషెంట్లకు సకాలంలో రక్తం దొరకడం లేదని రక్తదానానికి యువత ముందుకు రావాలని అన్నారు. రక్తదాతకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ప్రసాద్,కేబిఎస్ రక్తనిధి ప్రతినిధులు జీవన్,వెంకటేశ్ లు పాల్గొనడం జరిగింది.

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్**
**- తహసిల్దార్ కు బీఆర్ఎస్ నాయకులు వినతి**



హుజురాబాద్, డిసెంబర్ 17 (జనం సాక్షి):లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని మంగళవారం హుజురాబాద్ తహసిల్దార్ కు బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతులపై వ్యవరిస్తున్న తీరు చాలా దుర్మార్గకరమని అరెస్ట్ చేసిన రైతులను ఆరోగ్య పరిస్థితి బాగా లేని నిమిత్తం ఆస్పత్రికి తీసుకువెళ్లే సందర్భంలో రైతులకు సంకెళ్లు వేసి తీసుకుపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటి వరకు రైతులకు ఏ ప్రభుత్వం కూడా సంకెళ్లు వేసిన చరిత్ర లేదని ఒక రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే రైతులను ఒక ఉగ్రవాదులగా, హత్యలు చేసిన నిందితుల్లాగా తీసుకువెళ్లడం ఏంటని ఆయన అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు మంచి చేయడమే తప్ప ఏ ఒక్క రోజు కూడా రైతులను ఇబ్బందులు పెట్టిన సందర్భమే లేదని, రైతుబంధు ఇచ్చి రైతు బీమా ఇచ్చి రైతుల కుటుంబాలను ఆదుకున్నారే తప్ప ఇలా ఎన్నడు చేయలేదని,వారి భూములను ఇవ్వమని చెప్పినందుకు కేసులు పెట్టి వారిని జైల్లో వేసి ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ రేవంత్ రెడ్డి పాలన దుర్మార్గకరమని, అరెస్టు చేసిన లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని లేనియెడల రైతుల కోసం మేము మా పార్టీ ఎంత దూరమైనా వారికి న్యాయ జరిగే వరకు వారి కోసం దేనికైనా సిద్ధపడి ఉన్నామని, దేశానికి అన్నం పెట్టే రైతన్నల జైల్లో వేసి ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని రైతులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు సంఘం ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, కొండ్ర నరేష్, ప్రతాప్ కృష్ణ, ఇమ్రాన్ టిఆర్ఎస్ నాయకులు అక్కినపల్లి శిరీష, సమ్మన్న, ధనవర్ష రాజు, ఎర్ర రాజకుమార్, ములుగు శ్రీను, విడపు అనురాగ్, మధు తదితరులు పాల్గొన్నారు.



లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో



లగచర్ల సంఘటనగా బోధన్ బీఆర్ఎస్ నాయకుల నిరసన



కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామ రైతులపై పెట్టిన కేసులు, వారికీ బేడీలు వేసి దాదాపు 35 రోజులు జైల్లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ... భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం చిగురుమామిడి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది అరెస్టు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని గ్రామపంచాయతీ కారోబార్లను ముందస్తు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు.చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో గ్రామపంచాయతీ సిబ్బందిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను ఇవ్వాలని చలో అసెంబ్లీకి వెళ్తున్న కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల గ్రామ పంచాయతి సిబ్బందిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు భూమయ్య, ప్రధాన కార్యదర్శి భీమరాజు, రమేష్, శంకర్, సంతోష్, సాకేత్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన సిపిఐ జిల్లా బృందం. .

తంగళ్ళపల్లి డిసెంబర్ 17(జనం సాక్షి). నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో సిపిఐ జిల్లా బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ జిల్లెల్ల గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించబడిన 27 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నాణ్యత ప్రమాణాలను, మౌలిక సదుపాయాలను పరిశీలించడం జరిగిందన్నారు. అర్హులైనటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు బిఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేయలేదని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిన ప్రాంతంలో ఎలాంటి రోడ్డు సౌకర్యం లేకపోయినప్పటికీ ఇండ్ల నిర్మాణం చేయడం జరిగిందని, అర్హులైన పేదలందరూ డబ్బులు బెడ్ రూమ్ ఇండ్ల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారని వెల్లడించారు. అయినా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమైన అర్హులైన పేదలను గుర్తించి ఇల్లు లేని నిరుపేదలకు అందించాలని, వారి సొంత ఇంటి కళ నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలను గుర్తించి గృహప్రవేశం చేయించాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా



కలెక్టర్ వీటి పైన పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించాల్సిందిగా కమ్యూనిస్టు పార్టీ తరపున కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు బాచపల్లి శంకర్, ప్రశాంత్, శంకర్, వంశీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# జిపి సిబ్బంది అరెస్టు, విడుదల

## - హైదరాబాద్ లోని ధర్నాకు వెళ్లకుండా కట్టడి

కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 17 (జనంసాక్షి) గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్లో ఇందిరాపార్కు వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యల పైన చేపట్టిన ధర్నా కార్యక్రమానికి వెళుతున్న కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం గ్రామంలోని కారోబార్లను, సిబ్బందిని మార్గమధ్యలో పోలీసులు అరెస్టు చేసి కొత్తపెల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచికతపై విడుదల చేశారు. ఈ సందర్భంగా మండలం అధ్యక్షులు సోమిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్న గ్రామ పంచాయితీకి సిబ్బంది ఇచ్చిన హామీలను మర్చిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 51 రద్దు, గ్రామపంచాయతీ సిబ్బంది పర్మనెంట్, సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత వంటి హామీలను ప్రభుత్వం మరిచిపోయిందని, దీంతో మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాదులో ఇందిరా పార్కు వద్ద ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.



# కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన రాజిరెడ్డిని సన్మానించిన సైదాపూర్ విలేకరులు

సైదాపూర్ డిసెంబర్ 17 (జనం సాక్షి) టీయూడబ్ల్యూజే (ఐజేయు) కరీంనగర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన సారబుడ్ల రాజిరెడ్డిని సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో సైదాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బందారు గట్టయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల నివేశ స్థలాలు హెల్త్ కార్డులు జర్నలిస్టుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికల్లో గెలుపొందిన సారబుట్ల రాజిరెడ్డికి స్వీట్లు తినిపించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు చాడ వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అనగోని తిరుపతి, ఉపాధ్యక్షులు నమిండ్ల రాజేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్, మొలుగూరి తిరుపతి, కోశాధికారి దోనికెన వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులు రాజబాబు, తలారి విష్ణు, సంఘాల వినయ్ కుమార్, రుద్రారపు సంతోష్, బొద్దుల తిరుపతి, కొరిమి రాజ్ కుమార్, రఫీ, వైష్ణవ్, అనపురం రమేష్, కాసరాజు శ్రీనివాస్, మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

**తాటి చెట్లు ఈత చెట్లు కొడితే చర్యలు తప్పవు :ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్**

ముస్తాబాద్ డిసెంబర్ 17( జనం సాక్షి) ముస్తాబాద్ పట్టణానికి చెందిన బాలసాని నారాయణ, బాలసాని బాలరాజు మరియు నరేష్ అను ముగ్గురు తమ పొలంలో వున్న దాదాపుగా 25కి పైగా తాటి చెట్లను ఎలాంటి పర్మిషన్ లేకుండా కాల్చి, వాటిని కోయడం జరిగింది, ఇట్టి విషయం తెలుసుకున్న ముస్తాబాద్ గీత కార్మికులు తమ ఉపాధిని కోల్పోయేలా చేసిన ముగ్గురిపైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ సిఐ కీ పిర్యాదు చేయగా వారు వచ్చి పరిశీలించి ముగ్గురు పైన కేసు చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా గీత కార్మికులు మాట్లాడుతూ తమ బతుకు దేరువే ఈత, తాటి చెట్లు అని, అలాంటి వాటిని ఇలా కోయడం వల్ల మాకు ఉపాధి లేకుండా పోతుందని, భవిష్యత్తులో మరెవరు ఇలా చేయకుండా వీరిపైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యమంలో పట్టణ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బండి లక్ష్మయ్య, బొంగోని రాములు, మద్దికుంట ఎల్లయ్య, గుండెల్లి రాములు, అక్కపల్లి రాజారాం, కొత్తపల్లి బాలయ్య, పెద్దూరి రంగయ్య, పెద్దూరి సత్తయ్య, వేముల రాజేశం, భూంపల్లి శ్రీను, అక్కపల్లి నారాయణ, అక్కపల్లి యాదగిరి, బొంగోని అయోధ్య, పెద్దూరి దేవేందర్, బొంగోని ఆంజనేయులు, బొంగొని రాజం, బాలసాని దేవరాజు, గుండెల్లి శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.





# టీయుసీఐ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్ ను అరెస్టు చేయడం అమానుషం

బోధన్, డిసెంబర్ 17 ( జనంసాక్షి ) : టీయూసీఐ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్ ను అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా తెల్లవారుజామునే ఇంటికి వచ్చి అరెస్టు చేసి, నిర్బంధించడాన్ని టీయుసీఐ బోధన్ డివిజన్ అధ్యక్షులు కమిటీ ఎండీ ఇర్షాద్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికుల పరిష్కారం కోసం ప్రభుత్వం ఇచ్చిన అనుమతిలో భాగంగా చలో హైదరాబాదుకు జీపీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులను తరలిస్తున్న మల్లేష్ ను పోలీసులు అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ నెల 9వ తేదీన ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు వాయిదా పడి, మళ్లీ నిన్నటి నుండి సమావేశాలు జరుగుతున్నందున రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న కారోబార్లు, బిల్ కలెక్టర్లు, వాటర్ మెన్ లు, ఎలక్ట్రీషియన్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ జీతాలను చెల్లించి ప్రతీ నెల మొదటి వారంలో జీతాలను ఇవ్వాలంటూ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి సామాజిక భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# కేజీవిల్స్ ట్రాక్టర్ తారు రోడ్డ పై నడిపినచో సీజ్ , జరిమానా విధించాబడును

## - తాసిల్దార్ వీర్ సింగ్



మల్లాపూర్ డిసెంబర్17 (జనంసాక్షి) మండలంలోని అన్ని గ్రామాలలోని తారు రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లు నడిపినచో సీజ్ చేసి జరిమానా విధించనున్నట్లు తాసిల్దార్ వీర్ సింగ్ తెలిపారు. అలాగే సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జగిత్యాల ఆదేశాల మేరకు మండలములోని సమస్త రైతులకు మరియు ట్రాక్టర్ యాజమానులకు తెలుపు విషయం ఏమనగా ప్రస్తుత రబీ సీజన్ కు గాను పంట పొలాలను దుక్కి దున్నుటకు ఉపయోగించే కేజి వీల్ ట్రాక్టర్ లను తారు రోడ్ (డాంబర్ రోడ్) ల పై నడపడం నిషేధించనైనది, ఇట్టి విషయములో ఎవరైనా కేజీ వీల్స్ ట్రాక్టర్ లు తారు రోడ్ (డాంబర్ రోడ్)పై నడిపినచో అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేసి జరిమాన విధించి మరియు సంబందిత ట్రాక్టర్ యాజమానిపై కేసు నమోదు చేయబడునని వివరించారు

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు




తంగళ్ళపల్లి డిసెంబర్ 17 (జనం సాక్షి). జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం నిర్వహించారు. సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎడమల హనుమంత రెడ్డి మాట్లాడుతూ ధరం స్వరూప నాకార 1972 నుండి పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు. ప్రభుత్వం ప్రసాదించే బిక్ష మాత్రం కాదని ఉద్యోగి పదవి విరమణ పొందిన తర్వాత సమాజంలో , కుటుంబంలో గౌరవంగా జీవించడానికి అతను చేసిన సేవలకు గౌరవప్రదంగా జీవించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. సుప్రీంకోర్టులో వాదించి తీసుకువచ్చినటువంటి పెన్షనర్ పథకం అని దీనిని అనుసరించి ప్రతి ఉద్యోగి తాను చేసిన సేవకు, కాలానికి తగిన రీతిలో పెన్షన్ ఉండాలని 17 డిసెంబర్ 1982లో ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించిందని పేర్కొన్నారు. అందుకే డిఎస్ నకార అని పెన్షన్ పితామహుడుగా గౌరవంగా సంబోధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు బిగుల్ల పరశరాములు, క్యారం భూమయ్య, సంపత్, రామచంద్రం, గట్టుపల్లి రాజయ్య, భూపతి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని వెంటనే ప్రకటించాలి

## మండల మాజీ ప్రధాన కార్యదర్శి విఠల్ గౌడ్

బోధన్, డిసెంబర్ 17 ( జనంసాక్షి ) : రానున్న సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వెంటనే ప్రకటించాలని బిజెపి బోధన్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి విఠల్ గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. సంస్థాగత ఎన్నికలు రాకముందే అధ్యక్షుడిని ప్రకటిస్తే అధిక సంఖ్యలో బిజెపి అభ్యర్థులను గెలిచే అవకాశం ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలతో రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించకపోవడంతో పార్టీ పరాభవానికి గురికావాల్సింది వచ్చిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ మేరకు ఎన్నికల కోడ్ రాకముందే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించాలని విఠల్ గౌడ్ కోరారు.

## కొండచిలువ పట్టివేత



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం అతిపెద్ద కొండచిలువను పట్టుకున్నారు. కమాన్పూర్ క్రాస్ రోడ్ వద్ద కామెర నరసయ్య ఇంటి వద్ద కొండచిలువ ఉండగా కల్వచర్లకు చెందిన పాములను పట్టే ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ సభ్యుడు కారంగుల శ్రీనివాస్ కు సమాచారం ఇచ్చారు. దీంతో శ్రీనివాస్ కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద చెట్లలో ఉన్న కొండచిలువను పట్టుకొని సంచిలో వేశాడు. అనంతరం అదేంటి రామగిరి ఖి లా ప్రాంతంలో వదిలివేయడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. సుమారు 15 ఫీట్ల పొడవు 15 కిలోల బరువు గల ఈ కొండచిలువను చూసేందుకు ప్రజలు భారీ ఎత్తున భూమికూడారు. ఈ ప్రాంతంలో ఇంత పెద్ద కొండచిలువ కనిపించడం ఇది ప్రథమమని ఈ ప్రాంత వాసులు తెలుపుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



పెద్దపల్లి, (జనంసాక్షి) : పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ఎంఎంఎస్ ఆసుపత్రి వారి ఉచిత వైద్య శిబిరానికి మంగళవారం భారీ స్పందన లభించింది. డాక్టర్ మోయిన్ పాషా జనరల్ ఫిజీషియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో గ్రామం నుండి సుమారు 150 మంది వివిధ పరీక్షలను చేయించుకున్నారు. ఇందులో బిపి షుగర్ థైరాయిడ్ మరియు ఇతరత్రా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఈ వైద్య శిబిరానికి గ్రామంలోని ప్రజలతోపాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో సిబ్బంది ప్రీతి, సానియా, జోగేష్, సుమన్, నా జోఫర్ హాజరయ్యారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణి

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన మృతుడు భూంపల్లి బాలకృష్ణ కుటుంబానికి 5 లక్షల రూపాయల స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు చెక్ ను సేల్స్ మేనేజర్ మాపోలు అరుణామోహన్ గౌడ్ మంగళవారం అందజేశారు. గత ఎనిమిది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గుండారం గ్రామానికి చెందిన భొంపల్లి బాలకృష్ణ మృతి చెందాడు. దీంతో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు ఆయన సతీమణి రజితకు 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. కాగా బాలకృష్ణ రెండు సంవత్సరాల క్రితం స్టార్ ఇన్సూరెన్స్ లో పాలసీ చేశాడు. దీంతో ఎనిమిది నెలల క్రితం మృతి చెందడంతో అతని కుటుంబానికి స్టార్ ఇన్సూరెన్స్ వారు 5 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ మాపోలు అరుణమోహన్ గౌడ్ మరియు సీనియర్ అడ్వైజర్ కొండి రమణ వేముల శంకర్ మేకల తిరుపతి వేముల సతీష్ లు పాల్గొన్నారు. ఇన్సూరెన్స్ తో కుటుంబాలకు కూడా లాభం చేకూరుతుందని మాపోలు అరుణ మోహన్ గౌడ్ తెలిపారు.



## గంజాయి మొక్కలను స్వాదినం చేసుకున్న పోలీస్..



ముత్తారం డిసెంబర్ 17(జనంసాక్షి) ముత్తారం మండలం కేంద్రంలోని ఒడ్డెర కాలనిలో రేపాల గట్టయ్య అనే వ్యక్తి ఇంటి పరిసర ప్రాంతంలో అక్రమంగా గంజాయి మొక్కలను పెంచుతున్నారాన్న విశ్వాసనీయ సమాచారం మేరకు మంగళవారం స్థానిక పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల నిర్వహణలో 20 మొక్కలను ధ్వంసం చేసినట్టు పోలీసులు తెలిపారు. ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించకాగా నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్వాదినం చేసుకున్న మొక్కలను దహనం చేశామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా రైతులు తమ పంట చేలలో కానీ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మల్లన్న స్వామి ని దర్శించుకున్న ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 ,(జనం సాక్షి) మండలంలోని డబ్బ గ్రామంలో జరుగుతున్న మల్లన్న జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాడు మెట్టుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ , వీడీసీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్, నియోజకవర్గ యన్ ఎస్ యు ఐ కార్యనిర్వాహక అధ్యక్షులు గద్దల భరత్ రాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాధే శ్రీనివాస్, బైండ్ల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దం ప్రశాంత్, కనుక దినేష్, సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

వీణవంక డిసెంబర్17 (జనం సాక్షి) వీణవంక మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద లబ్దిదారుడు దరఖాస్తు చేసుకోగా వారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కురావడం జరిగింది.

వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామానికి చెందిన ఉమ్మెత్తుల లత కు 18000 ల సీఎంఆర్ఎఫ్ చెక్ రాగ వారి తండ్రి సమ్మి రెడ్డి కు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్ సీఎంఆర్ఎఫ్ ఇట్టి చెక్ ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్,నాయకులు కట్కూరి ఉపేందర్ రెడ్డి,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి,రాకేష్,తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ

చిగురుమామిడి, డిసెంబర్ 17(జనంసాక్షి) మండల కేంద్రం చిగురుమామిడి గ్రామంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించబడుతుందని గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో బాసం మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక గ్రామసభలో కోతులు, పందుల నివారణపై, అలాగే ప్లాస్టిక్ నిషేధం అంశంపై ప్రధానంగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామ అభివృద్ధి కోసం తీసుకోవలసిన చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకోబడతాయని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను తెలియజేసి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో బాసం మధుసూదన్ గ్రామస్థులను కోరారు.




## ప్రభుత్వ పాఠశాలలో షీ టీం అవగాహన

బోధన్, డిసెంబర్ 17 ( జనంసాక్షి ) : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో మంగళవారం బోధన్ డివిజన్ షీ టీం ప్రతినిధులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. షీ టీం ప్రతినిధులు అయినా విజయ్, సుజాతలు మహిళలపై జరుగుతున్న నేరాలు, టి సేఫ్ ఆప్, డయల్ 100, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, జై జేజే చట్టంతో పాటు సైబర్ నేరాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, షీ టీం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంని కలిసిన పెనుకుల తిరుపతి

చిగురుమామిడి, డిసెంబర్ 17(జనంసాక్షి) చిగురుమామిడి మండలం రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు పెనుకుల తిరుపతి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని ఎర్రవల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ రాబోయే రోజుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ, పార్టీని మరల అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయాలని కెసిఆర్ సూచించినట్లు తిరుపతి తెలిపారు.



# ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై సమావేశం..




గోదావరిఖని, జనం సాక్షి:
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల గురించి సోమవారం ఆర్జీ.1 జియం కార్యలయం సమావేశ హాలులో గోదావరిఖనిలోని వివిధ పాటశాలల కరాస్పండెంట్స్, డ్యాన్స్ మాస్టర్స్, సేవా సభ్యులతో సాంస్కృతిక కార్యక్రమములు తిను బండారాల ఫుడ్ స్టాల్స్, ఆకట్టుకునే ఎక్జిభిషన్ షో ఏర్పాట్ల గురించి ఆర్జీ. 1 జియం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత- లలిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.
ఈ సందర్భంగా జియం లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత-లలిత్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ నెల తేది. 23.12.2024 న రామగుండం ఏరియా-1 లోని స్థానిక జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు అంగరంగ వైభవముగా నిర్వహించుటకు తగిన విధముగా ఏర్పాట్లు చేస్తున్నామని వీటి కనుగుణంగా పలు ఆకట్టుకునే వీనుల విందైన పలు సాంస్కృతిక కార్యక్రమములు ఉండాలని వీటికి సంబంధించిన పాటశాలల కరాస్పండెంట్స్ మరియు డ్యాన్స్ ఇనిస్టిట్యూట్ వారు ఇప్పటినుండే ఎంపికలు చేసి శిక్షణ ఇవ్వలని తెలిపారు. ఇట్టి సాంస్కృతిక కార్యక్రమములు ఇచ్చే వారు తేది. 20.12.2024 రోజున స్థానిక ఆర్.సిఒఎ క్లబ్ నందు సాంస్కృతిక కార్యక్రమముల రిహేర్సల్స్ ఉంటాయని ఇందులో ఎంపిక చేసిన వారిని మాత్రమె ప్రదాన వేడుకలకు పంపడం జరుగుతుందని తెలిపారు.

మరియు ఇదేవిధంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తేది.19.12.2024 రోజున ఆర్జీ. 1 ఉద్యోగుల క్వార్టర్స్ కు గృహ శోభ పోటీలు నిర్వహించ బడతాయని తెలిపారు. మరియు తేది.19.12.2024 రోజున సింగరేణి ఏరియా హాస్పటల్ నందు సాయంత్రం 4.00 గంటలకు వెల్ బేబి షో పోటీలు, బేబి కింగ్, బేబి క్వీన్, ప్రిన్స్, ప్రిన్సేస్ పోటీలు నిర్వహించ బడతాయని తెలిపారు. ఈ పోటిలలో ఆర్జీ. 1 ఉద్యోగుల 5 సంవత్సరములలోపు బాల బాలికలు పాల్గొనాలని తెలిపారు. ఆలాగే తేది. 20.12.2024 రోజున దీపాళంకరణ ముగ్గుల పోటీలు జియం కాలని గ్రౌండ్ నందు సాయంత్రం 5.00 గంటలకు నిర్వహించబడునని తెలిపారు. తేది.21.12.2024 మధ్యాహ్నం 3.00 గంటలకు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆకట్టుకునే పలు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించాలని సింగరేణి సేవ సమితి సభ్యులు వివిధ తిను బండారాలు ఫుడ్ స్టాల్స్, ఎక్జిభిషన్ షో పెట్టాలని త్వరలో జరుగు ఈ కార్యక్రమాన్ని అందరు పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమము లో డిజియం పర్సనల్ డి. కిరణ్ బాబు, సేవా కో ఆర్డినేటింగ్ అధికారి హన్మంతరావు, సేవా సెక్రటరి శిరీష, సేవా జాయింట్ సెక్రటరి బీన సింగ్, సేవా సమితి కో ఆర్డినేటర్ మేడి తిరుపతి, సేవ సభ్యులు డ్యాన్స్ మాస్టర్స్, పాటశాలల కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సెలూన్ ప్రారంభించిన బిజెపి నాయకులు సురభి నవీన్ కుమార్

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 17,( జనం సాక్షి)
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బూత్ అధ్యక్షులు కిరణ్ నూతన సెలూన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ సెలూన్ ప్రారంభించారు. వారితోపాటు ఇబ్రహీంపట్నం మండల బీజేపీ అధ్యక్షులు బాయి లింగరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్, , ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాస్,ఇబ్రహీం పట్నం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాడిగే మహేష్, బీజేవైఎం కోరుట్ల మండల కార్యదర్శి రాహుల్ గౌడ్,వడ్లకొండ శ్రీనివాస్,శ్రీధర్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,గుంటుక నాగరాజు, ప్రశాంత్,నీలగిరి సాయి కుమార్, మరియు బీజేపీ, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## పశు వైద్యాధికారిణిగా నిఖిల చేరిక



ముస్తాబాద్ డిసెంబర్ 17 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండల కేంద్రంలో పశు వైద్యాధికారిణిగా నిఖిల విధుల్లో చేరారు. దీనికి ముందుగా కొంతకాలం పశువైద్యాధికారిని హరిత ఇన్చార్జి బాధ్యతలు నిర్వహించారు.

## పరిహారం చెల్లించాకే సరిహద్దుల ఏర్పాటు చేయాలి

### సరిహద్దులను ఏర్పాటు చేస్తున్న అధికారులను అడ్డుకున్న రైతులు




ముత్తారం, డిసెంబర్ 17 (జనంసాక్షి )
జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు తమ భూములకు పూర్తి స్థాయి నష్టపరిహారం అందించాకే రైతుల భూముల్లో హద్దులు ఏర్పాటు సహకరిస్తామని అంతవరకు భూములను ఇస్తామని అధికారులను రైతులు అడ్డుకున్నారు. ముత్తారం మండలం మైదంబండ శివారులో తహసీల్దార్ సుమన్ తన సిబ్బందితో జాతీయ రహదారి కోసం స్వాధీనం చేసుకున్న భూములకు సరిహద్దులు ఏర్పాటు చేసేందుకు జేసీబీలతో చేరుకున్నారు. గమనించిన లక్కారం, ఖాజీపల్లి, సర్వారం, మైదంబండ, పోతారం, కేశన్‌పల్లి, ముత్తారం గ్రామాల రైతులు అధికారులను అడ్డుకున్నారు. భూ సర్వే చేసి ఏళ్లు గడుస్తున్నా పరిహారం మాత్రం అందించడంలో అధికారులు విఫలం చెందారని ఆరోపించారు. భూములు, వ్యవసాయ బావులు, బోర్లు, పైప్‌లైన్‌లు, చెట్లను కోల్పోతున్న రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించిన తర్వాతే సరిహద్దు, రూట్ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన తహసీల్దార్ పరిహారం ఇప్పించే బాధ్యత తనదేనని, సరిహద్దులు ఏర్పాటుకు సహకరించాలని కోరినా రైతులు మాత్రం ససేమిరా అన్నారు. ఇప్పటివరకు కొంత మందికి, కొన్ని డబ్బులు మాత్రమే చెల్లించారని, ఎకరాలు కొద్ది భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో ఇవ్వలేదని లక్కారం, మైదంబండ, పోతారం రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు పనులు మొదలు పెడితే పరిహారం ఎవరిస్తారని ప్రశ్నించారు. హైవే కింద భూములు కోల్పోతున్న మైదంబండ రైతులకు ఇప్పటివరకు రూపాయి బిల్ల కూడా పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తహసీల్దార్ ఉన్నతాధికారులను ఫోన్ ద్వారా సంప్రదించగా, నష్టపరిహారం చెల్లించాకే పనులు చేస్తామని వెనుదిరిగారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగి మృతి..

### - పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చందర్..



రామగుండం, జనం సాక్షి:
అనంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి కొలిపాక ప్రతాప రెడ్డి అనారోగ్యంతో మంగళవారం అకాల మరణం చెందగా. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు.మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించి అయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అయన వెంట మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ. మాజీ ఎంపిటీసీ కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి.బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు పెల్లి శ్రీనివాస్.కిలా వనపర్తి ట్రాన్స్ ఏ ఈ కొలిపాక మహిపాల్ రెడ్డి.కో మాజీ టీబీజీకేఎస్ నాయకులు కరివేద రమేష్ రెడ్డి. కొలిపాక మహేందర్ రెడ్డి. సీనియర్ పాత్రికేయులు కొలిపాక మనోహర్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సిండికేట్ పై వివరణ ఇవ్వాలి

### - ప్రపంచ వినియోగదారుల హక్కుల జిల్లా వైస్ చైర్మన్ కోయల్ కార్ శ్యామ్




హుజురాబాద్, డిసెంబర్ 17(జనం సాక్షి):
హుజురాబాద్ తో పాటు జిల్లాలోని పట్టణాల్లోని, మండల కేంద్రాల్లోని వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్ గా మారి ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్న విషయంలో ఎక్సైజ్ శాఖ సూపరింటెండ్ వివరణ ఇవ్వాలని ప్రపంచ వినియోగదారుల హక్కుల కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ కోయల్ కార్ శ్యామ్ కోరారు. మంగళవారం ఈ మేరకు ఎక్సైజ్ శాఖ కరీంనగర్ జిల్లా సూపరింటెండెంట్ కు రిజిస్టర్ పోస్టు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో విచ్చలవిడిగా సిండికేట్ దందా కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సిండికేట్ దందాపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జక్కుల చంద్రశేఖర్



రాయికల్ డిసెంబర్17(జనం సాక్షి):
తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ శ్రీ జక్కుల చంద్రశేఖర్ నియామకం కావడం జరిగింది. హరిహర కళాభవన్ హైదరాబాద్ యందు ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ పద్మశాలి సంఘ అభ్యున్నతికి, సమాజ హిత కార్యక్రమాలు చేస్తున్న కృషి కి గాను నియామకం చేశారు.నియామకానికి సహకరించిన టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్, రాష్ట్ర సంఘ గౌరవ సలహాదారులు భోగ వెంకటేశ్వర్లు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు లకు చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. వీరి నియామకానికి జగిత్యాల జిల్లా ప్రాంత పద్మశాలి బాంధవులు, ప్రజాప్రతినిధులు మరియు భూపతిపూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



ప్రమాణ స్వీకార పత్రము
పద్మశాలి సంఘమునకు 2024-2029 ఐదు సంవత్స
17.12.2024

### మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది



మల్యాల ప్రతినిధి,డిసెంబర్ 17 (జనం సాక్షి):
నూకపల్లి అర్బన్ కాలనీ శివారులో , గల నర్సింగాపూర్ డంపింగ్ యార్డ్ లో చెత్త సేకరణ కోసం వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు, అర్ధరాత్రి డంపింగ్ యార్డులో నిప్పు పెట్టగా, మున్సిపల్ సిబ్బంది గత మూడు రోజుల నుండి జెసిబి ,బ్లేడ్ బండి ఇతర బారి వాహనములతో మంటలు ఆర్పగా , మళ్ళీ నిన్న రాత్రి సమయం లో నిప్పు అంటించినట్లు స్థానికుల , సమాచారం అందుకున్న మున్సిపల్ ,ఫైర్ సిబ్బందితో కలిసి మంటలను ఆర్పివేసినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ తెలిపారు .